సాక్షి
కామారెడ్డి
మంగళవారం । 14 । మే । 2024



మొరాయించిన ఈవీఎంలు
జిల్లాలోని పలు ప్రాంతాలలో ఈవీఎంలు మొరాయించాయి. దీంతో ఓటర్లు క్యూ లైన్లలో ఇబ్బంది పడ్డారు.
- 8లో ▸



సౌదీనుంచి వచ్చినా..
ఓటు హక్కు వినియోగించుకోవాలన్న ఉత్సాహంతో సౌదీనుంచి వచ్చిన యువకుడికి నిరాశే ఎదురయ్యింది.
- 8లో ▸

వాతావరణం
గరిష్ఠం/కనిష్ఠం
40.2 /21.1
ఆకాశం పాక్షికంగా మేఘావృతమవుతుంది. పగటి ఉష్ణోగ్రతలు కాస్త తగ్గే అవకాశాలు న్నాయి. రాత్రి నిర్మలంగా ఉంటుంది.

పోటెత్తిన ఓటర్లు





అచ్చంపేటలో బారులు తీరిన ఓటర్లు

లోక్‌సభ ఎన్నికల్లో ఓటేయడానికి ఓటర్లు ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. ఉదయం 7 గంటలకే చాలాచోట్ల బారులు తీరారు. ఎండలోనూ ఓటర్లు కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 5 గంటల వరకు 72.07 శాతం పోలింగ్ నమోదైంది. ఇది గతంలోకంటే రెండున్నర శాతం ఎక్కువ కావడం గమనార్హం.

- జహీరాబాద్ నియోజకవర్గంలో 72.07 శాతం పోలింగ్ నమోదు
- గతంలోకన్నా ఎక్కువే...
- ప్రశాంతంగా ముగిసిన ప్రక్రియ
- ఈవీఎంలలో నిక్షిప్తమైన అభ్యర్థుల భవితవ్యం

సాక్షి, కామారెడ్డి : జిల్లాలో సోమవారం నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం వ్యాప్తంగా ఓటర్లు ఉత్సాహంగా ఓటేశారు. మండుటెండలోనూ ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. దీంతో పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో కలిపి 75 శాతం పోలింగ్ నమోదైంది. గత పార్లమెంట్(2019) ఎన్నికల్లో పోలింగ్ 69.67 శాతమే రికార్డవడం గమనార్హం. ఓటర్లు ఉత్సాహం చూపడంతో ఈసారి గతంలోకంటే ఐదు శాతానికిపైగా ఎక్కువ పోలింగ్ నమోదయ్యింది. కొన్నిచోట్ల ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ కొంత ఆలస్యంగా ప్రారంభమైంది. చిన్నచిన్న ఘటనలు మినహా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ సింధు శర్మ వివిధ ప్రాంతాల్లో పర్యటించి పోలింగ్ సరళి, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.



మద్నూర్‌లోని మోడల్ పోలింగ్ స్టేషన్

సాయంత్రం 5 గంటల వరకు నమోదైన పోలింగ్ శాతం వివరాలు..

నియోజకవర్గం	9.00	11.00	1.00	3.00	5.00
జుక్కల్	12.58	33.62	53.62	65.84	72.91
బాన్సువాడ	15.71	35.05	53.59	65.80	73.99
ఎల్లారెడ్డి	14.17	34.23	54.20	67.25	74.74
కామారెడ్డి	12.49	29.79	47.46	60.27	67.79
నారాయణ్‌ఖేడ్	12.71	31.67	51.55	64.02	70.83
అందోల్	11.48	30.48	49.14	64.94	73.69
జహీరాబాద్	11.84	29.51	47.42	61.05	70.54
మొత్తం	12.99	32.05	50.99	64.16	72.07

ఈవీఎంల తరలింపు..
లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమైంది. పోలింగ్ కేంద్రాల నుంచి ఈవీఎంలను డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు తీసుకువచ్చి, అక్కడి నుంచి కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేసిన పటాన్‌చెరు సమీపంలోని గీతం కాలేజీకి తరలించారు. అర్ధరాత్రి వరకు ఈవీఎంలన్నీ కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూంలో భద్రపరిచారు.

అసెంబ్లీ ఎన్నికలలో నమోదైన పోలింగ్ శాతం వివరాలు..

నియోజకవర్గం	జుక్కల్	ఎల్లారెడ్డి	కామారెడ్డి	బాన్సువాడ	నారాయణ్‌ఖేడ్	అందోల్	జహీరాబాద్
పోలింగ్ శాతం	81.80	83.17	75.58	81.29	53.23	84.80	76.72

న్యూస్‌రీల్

డప్పు చప్పుళ్ల మధ్య..



పెద్దకొడప్‌గల్: ప్రజాస్వామ్యంలో ఓట్ల పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. ఈ పండుగను ప్రత్యేకంగా జరుపుకోవాలనుకున్నాడు వడ్లం గ్రామానికి చెందిన చంద్రయ్య స్వామి. ప్రత్యేకంగా నిలవాలన్న ఆలోచనతో మిట్టమధ్యాహ్నం గొడుగు ధరించి, డప్పు చప్పుళ్ల మధ్య ఇంటినుంచి పోలింగ్ కేంద్రానికి వెళ్లి, ఓటు హక్కు వినియోగించుకున్నాడు. భావి తరాల భవిష్యత్‌కోసం ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటు వేయాలని కోరాడు.

పారిస్ నుంచి వచ్చి..



ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన కంచర్ల రఘుచరణ్ పారిస్‌లో ఎంబీఏ చదువుతున్నాడు. అతడికి ఇటీవలే ఓటు హక్కు వచ్చింది. దీంతో తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోవాలన్న ఉత్సాహంతో పారిస్ నుంచి వచ్చాడు. సోమవారం ఓటు హక్కును వినియోగించుకున్నాడు. దేశ భవిష్యత్ కోసం ఓటు వేశానని పేర్కొన్నాడు.

ఆలస్యంగా వచ్చి.. ఓటుకు దూరమై..



రామారెడ్డి: వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా పోలింగ్ సమయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం గంట పొడిగించింది. ఉదయం 7 గంటలనుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటు వేయడానికి అవకాశం ఇచ్చింది. రామారెడ్డి గ్రామానికి చెందిన శ్రీనివాస్ దంపతులు 6 గంటలు దాటాక పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. సమయం మించి పోవడంతో పోలింగ్ సిబ్బంది వారిని కేంద్రం లోనికి అనుమతించలేదు. దీంతో వారు నిరాశగా వెనుదిరిగారు.

పోలింగ్ సిబ్బందిపై ఫిర్యాదు

తాడ్వాయి: బ్రాహ్మణపల్లి పోలింగ్ కేంద్రంలో పనిచేసిన సిబ్బంది ఓ పార్టీకి ఓటు వేయాలని చెబుతున్నారంటూ బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఎన్నికల ప్రిసైడింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. 152 బూత్‌లో విధులు నిర్వహించిన ఫాతిమ ఓ పార్టీకి అనుకూలంగా వ్యవహరించారని ఆరోపించారు. ఆమెపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

‘అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశాం’

కామారెడ్డి టౌన్: పోలింగ్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా చేశామని విద్యుత్ శాఖ ఎస్ఈ రమేశ్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు, ఈదురు గాలుల కారణంగా కామారెడ్డి సర్కిల్ పరిధిలో 72 స్తంభాలు, ఆరు ట్రాన్స్‌ఫార్మర్లు నేలకొరిగాయని, 24 ఇన్సులేటర్లు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. యుద్ధప్రాతిపదికన మరమతులు చేయించి, విద్యుత్ పునరుద్ధరించామని తెలిపారు. విద్యుత్ సంబంధిత సమస్యలు, ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నంబర్ 1800 425 0028 లేదా 1912 నంబర్‌ను వినియోగించుకోవాలని సూచించారు.

బోధన్‌లో ఉద్రిక్తత

బోధన్‌టౌన్: పట్టణంలోని ఉద్మీర్ గల్లీలో గల 69వ పోలింగ్ బూత్ వద్ద కొందరు యువకులు బీజేపీ కార్యకర్త నందిపేట నవీన్‌పై దాడిచేసి గాయపర్చారు. ఉదయం పోలింగ్ బూత్‌లో ఓటు వేసేందుకు నవీన్ వెళ్లాడు. అక్కడ కొందరు యువకులు కాంగ్రెస్‌కు ఓటు వేయాలని చెబుతుండగా నవీన్ వారించాడు. ఈ సందర్భంగా వారి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇద్దరు యువకులు నవీన్‌పై దాడికి దిగి, ఇటుకతో అతడి తలపై గాయమైంది. అప్రతమత్తమైన పోలీసులు వారిని చెదరగొట్టారు. విషయం తెలుసుకున్న బీజేపీ శ్రేణులు అక్కడికి చేరుకొని నవీన్‌ను పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. దాడిచేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ వీరయ్య తెలిపారు. ఎంపీ అర్వింద్ బోధన్‌లోని నవీన్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఎంపీ వెంట బీజేపీ నాయకులు మేడపాటి ప్రకాశ్‌రెడ్డి, వడ్డి మోహన్‌రెడ్డి, బాలరాజు, సుధాకర్ చారి తదితరులున్నారు.

ఓటేసిన ప్రముఖులు

కలెక్టర్ జితేష్ వి పాటిల్ తన కుటుంబ సభ్యులతో కలిసి కామారెడ్డి పట్టణంలోని 245 వ నంబరు పోలింగ్ బూత్‌లో ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఎస్పీ సింధు శర్మ పట్టణంలోని 262వ నంబరు పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. జహీరాబాద్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి, ఎంపీ బీబీ పాటిల్ తన సొంతూరు సిర్పూర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డిలు జిల్లా కేంద్రంలోని వడ్డెర కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఓటేశారు. మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ భిక్కనూరు మండలంలోని బస్వాపూర్‌లో ఓటు వేశారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పిట్లం మండల కేంద్రంలో, మాజీ ఎమ్మెల్యేలు హన్మంత్ సింధే డోన్‌గాంలో, అరుణతార బిచ్కుందలో, గంగారాం పెద్దకొడప్‌గల్‌లో, జెడ్పీ చైర్‌పర్సన్ శోభ మహమ్మద్‌నగర్‌లో ఓటు వేశారు. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి తన సొంతూరు పోచారంలో, ఏనుగు రవీందర్‌రెడ్డి బాన్సువాడలో, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ లింగంపేట మండలం నల్లమడుగులో ఓటు హక్కు వినియోగించుకున్నారు.



తల్లిదండ్రులతో కలిసి ఓటు వేసిన కలెక్టర్ పాటిల్



కామారెడ్డి పీఆర్ కార్యాలయం వద్ద ఎస్పీ సింధు శర్మ



సిర్పూర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్ కుటుంబ సభ్యులు



బిచ్కుందలో పోలింగ్ సరళిని తెలుసుకుంటున్న కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్ షెట్కార్



గాంధారి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్‌కుమార్



మద్నూర్ స్ట్రాంగ్ రూం వద్ద ఈవీఎంలను అప్పగిస్తున్న ఎన్నికల సిబ్బంది



మద్నూర్ స్ట్రాంగ్‌రూంలో ఈవీఎంలను భద్రపరుస్తున్న సిబ్బంది

విధులను బహిష్కరించి నిరసన

కామారెడ్డి రూరల్: లింగాపూర్ గ్రామంలోని 193, 194, 195, 196 నంబర్ పోలింగ్ బూత్‌లలో విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లకు పోలింగ్ బూత్‌లో ఏం పని అంటూ హెడ్ కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం దురుసుగా మాట్లాడారని వారు ఆరోపించారు. ఆయన తీరును నిరసిస్తూ విధులను బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రం ఎదుట కూర్చొని నిరసన తెలిపారు. అవమానకరంగా మాట్లాడిన హెడ్‌కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఐసీడీఎస్ పీడీ బావయ్య పోలింగ్ కేంద్రానికి చేరుకుని అంగన్‌వాడి టీచర్లతో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు.



పోలింగ్ విధులను బహిష్కరించి నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు

‘బాయిల్డ్ రైస్‌మిల్లులకు తరలించాలి’



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రమోహన్

కామారెడ్డి క్రైం: ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వర్షాలతో తడిచిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ మిల్లులకు తరలించాలని ఉప తహసీల్దార్లను అదనపు కలెక్టర్ చంద్రమోహన్ ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టరేట్‌లో జిల్లా పౌరసరఫరాల, సహకార శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం రాశులు పేరుకుపోతున్నాయన్నారు. ధాన్యం లోడ్‌ను వెంటనే అన్‌లోడ్ చేసుకోవాలని రైస్‌మిల్లర్లకు సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి జిల్లా పౌర సరఫరాల మేనేజర్ నిత్యా నందం, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్లు కిష్టయ్య, శ్రీనివాస్, సహకార సంఘాల కార్యనిర్వహణ అధికారులు పాల్గొన్నారు.

వెబ్‌కాస్టింగ్ పరిశీలన



వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

కామారెడ్డి క్రైం: కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో పోలింగ్ సరళిని కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. పోలింగ్ సరళి, కేంద్రాల వద్ద ఏర్పాట్లు, సౌకర్యాలు, భద్రత గురించి తెలుసుకున్నారు. అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.

జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా పోలింగ్ బూత్‌తో పాటు పాత ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల పోలింగ్ బూత్‌లను సందర్శించారు. వాటిని ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంపై సంతృప్తిని వ్యక్తం చేశారు.

ఓటు ఎటు పడింది?

లెక్కలు వేసుకుంటున్న అభ్యర్థులు, లీడర్లు

- క్యాడర్‌తో మాట్లాడి వివరాల సేకరణ
- పెరిగిన పోలింగ్‌తో లాభ నష్టాలపై అంచనాలు



సాక్షి, కామారెడ్డి: పోలింగ్ ప్రక్రియ ముగియడంతో అభ్యర్థులు గెలుపు ఓటములపై లెక్కలు వేసుకుంటున్నారు. జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏ పార్టీకి ఎన్ని ఓట్లు వస్తాయన్న దానిపై అంచనాలు కడుతున్నారు. పోలింగ్ శాతం పెరగడంతో ఎవరికి లాభం, ఎవరికి నష్టం అన్న విషయంపైనా జోరుగా చర్చించుకుంటున్నారు.

జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి 19 మంది అభ్యర్థులు బరిలో ఉన్నా.. ప్రధానంగా బీజేపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ బీబీ పాటిల్, కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్, బీఆర్ఎస్ అభ్యర్థిగా గాలి అనిల్‌కుమార్ మధ్యే పోటీ నెలకొని ఉంది. మూడు ప్రధాన పార్టీలు ఎన్నికలను సవాల్‌గా తీసుకుని నెల రోజులుగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాయి. సభలు, సమావేశాలు, రోడ్‌షోలు, ర్యాలీలు, కార్నర్ మీటింగులతో హోరెత్తించాయి. బీజేపీ అభ్యర్థి తరఫున ప్రధాని మోదీ, కాంగ్రెస్ అభ్యర్థి తరఫున రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి తరఫున మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు తదితరులు ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలలో పాల్గొన్నారు. విజయం కోసం శ్రమించారు. సోమవారం పోలింగ్ ముగియడంతో గెలుపు ఓటములపై లెక్కలు కట్టే పనిలో నిమగ్నమయ్యారు. కార్యకర్తలతో మాట్లాడుతూ ఏ ప్రాంతంలో ఏ పార్టీవైపు ఓటర్లు మొగ్గు చూపారన్న వివరాలు తెలుసుకుంటున్నారు. అలాగే మీడియాలో పనిచేసేవారిని, నిఘా వర్గాల వారిని అడిగి తమకు ఏమేరకు ఓట్లు రావచ్చన్న దానిపై ఆరా తీస్తున్నారు. గెలుపు ఓటముల గురించి ఇప్పటికే ఆయా పార్టీలు ఒక అభిప్రాయానికి వచ్చినట్టు తెలుస్తోంది. కాగా కౌంటింగ్ వచ్చేనెల 4వ తేదీన ఉండడంతో అప్పటివరకు ఫలితాల కోసం నిరీక్షణ తప్పదు.



బహిష్కరణ.. బుజ్జగింపు

తండావాసులతో మాట్లాడుతున్న అధికారులు

నిజాంసాగర్: సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మహమ్మద్‌నగర్ మండలంలోని పిప్పిరేగడి తండావాసులు ఎన్నికల బహిష్కరణకు పిలుపునిచ్చారు. తండాకు రోడ్డు సౌకర్యం లేదని, బోరుమోటారు చెడిపోవడంతో తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వీధి లైట్లు కూడా సరిగా లేవన్నారు. తండాలో 153 మంది ఓటర్లున్నా.. ఎవరూ పోలింగ్‌కు వెళ్లలేదు. ఎన్నికల అధికారులు ఈ విషయాన్ని రూట్ అధికారి సురేశ్ దృష్టికి తీసుకువెళ్లారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ భిక్షపతి, ఎంపీడీవో గంగాధర్, కాంగ్రెస్ నాయకులు వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి, మల్లికార్జున్, జయప్రదీప్ తండాకు చేరుకొని గిరిజనులతో మాట్లాడారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత సమస్యలు పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. దీంతో తండావాసులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.



సజ్జన్‌పల్లి గ్రామంలో బారులు తీరిన ఓటర్లు

ఓటు వేయడానికి సౌదీ నుంచి రాక

- పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్నట్లు జాబితాలో నమోదు
- ఓటు వినియోగించుకోలేకపోయిన సమద్



ఎమ్మెల్యేకు వివరిస్తున్న సమద్

కామారెడ్డి టౌన్: పట్టణంలోని పంచముఖి హనుమాన్ కాలనీకి చెందిన షేక్ సమద్ జీవనోపాధి కోసం సౌది అరేబియాలో ఉంటూ 15 రోజుల క్రితం ఇక్కడికి వచ్చాడు. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా బుధవారం తన ఓటును పోలింగ్ బూత్ – 214లో వేయడానికి వెళ్లగా అక్కడ ఎన్నికల సిబ్బంది చెప్పిన సమాధానానికి అవాక్కయ్యారు. తన ఓటు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు ఓటరు జాబితాలో పీబీగా నమోదై ఉండటంతో ఓటు వేయడానికి సిబ్బంది అనుమతించలేరు. దీంతో సమద్ అధికారులతో వాగ్వాదం చేసారు. తన ఓటును వినియోగించుకుని తిరిగి సౌది వెళ్లా లని నిర్ణయం తీసుకున్నానని, అధికారుల నిర్లక్ష్యంతో తనకు ఓటు వేయడానికి అవకాశం లేకుండా చేశారని మీడియా ముందు వాపోయారు. విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే పోలింగ్ బూత్‌లో ఓటు వేసి వెళ్తున్న ఎమ్మెల్యే రమణారెడ్డికి తన సమస్యను వివరించాడు. ఎలాంటి అవకాశం లేకపోవడంతో ఓటు వేయకుండా నిరాశతో ఇంటి దారి పట్టాడు.



పిట్లం మండల కేంద్రంలో..



ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు జనాలు పోటెత్తారు. భారీగా క్యూ ఉన్నా ఓపికతో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయించడంతో సమయం పొడిగించారు. – సాక్షి నెట్‌వర్క్



ఓటు వేసేందుకు వచ్చిన ట్రాన్స్‌జెండర్లు

చంటి పిల్లలతో పోలింగ్ కేంద్రాలకు..



బాబుతో వచ్చి రెంజల్‌లో ఓటేసిన యువతి



పిల్లలతో వచ్చి కందకుర్తిలో క్యూలైన్‌లో నిల్చున్న మహిళలు



జిల్లా కేంద్రంలోని అర్సపల్లి పోలింగ్ కేంద్రంలో..

సాక్షి నెట్‌వర్క్: చంటి బిడ్డలతో పోలింగ్ కేంద్రాలకు వచ్చిన మాతృమూర్తులు తమ ఓటు హక్కును వినియోగించుకొని ఇతరులకు స్ఫూర్తిగా నిలిచారు. ఇటీవలే అమెరికా నుంచి వచ్చిన రెంజల్‌కు చెందిన యువతి చంటి పిల్లాడిని ఎత్తుకొని తల్లిదండ్రులతో కలిసి పోలింగ్ కేంద్రానికి వచ్చింది. కందకుర్తి గ్రామంతోపాటు నిజామాబాద్ నగరంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో చంటిపిల్లలను ఎత్తుకొని తల్లులు క్యూలైన్‌లలో నిల్చుని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



నిజామాబాద్ నగరంలో..

మధ్యాహ్నం తరువాత పోలింగ్ ప్రారంభం

- రోడ్డు కోసం రాంసాగర్ తండావాసుల నిరసన
- ఎన్నికలను బహిష్కరిస్తామన్న గిరిజనులు



పోలింగ్ కేంద్రంలో ఖాళీగా కూర్చున్న సిబ్బంది

ఇందల్వాయి(నిజామాబాద్ రూరల్): తమ తండాకు రోడ్డు వేయాలని డిమాండ్ చేస్తూ మండలంలోని సిర్నాపల్లి గ్రామ పరిధిలో ఉన్న రాంసాగర్ తండావాసులు ఎన్నికలను బహిష్కరించారు. సిర్నాపల్లి నుంచి 4 కిలోమీటర్ల దూరంలో అటవీ ప్రాంతంలో ఉన్న తమ తండాకు రోడ్డు వేసే అంశాన్ని ఏళ్లుగా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తండాలో 35 కుటుంబాలకు చెందిన170 మంది జనాభా ఉన్నారు. 110 ఓట్లు ఉన్న 177 పోలింగ్ బూత్‌లో మధ్యాహ్నం వరకు ఒక్క ఓటు కూడా నమోదు కాకపోవడంతో స్పందించిన అధికార కాంగ్రెస్ నాయకుడు ముస్పిపల్లి సాయిరెడ్డి తదితరులు తండాకు వెళ్లి చర్చలు జరిపారు. తాము కంకర రాళ్లపై ప్రయాణం చేస్తున్నామని, తండాలో పక్కా ఇళ్లు నిర్మించి, సీసీ రోడ్లు వేయడంతోపాటు విద్యుత్ దీపాలు అమర్చాలని తండావాసులు కోరారు. అటవీ శాఖ నుంచి అడ్డంకులు తొలగించి వసతులు కల్పించాలన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ నేతలు హామీ ఇవ్వడంతోపాటు అధికారులు నచ్చజెప్పడంతో మధ్యాహ్నం రెండు గంటల తరువాత తండావాసులు ఓట్లు వేశారు.

కొర్పోల్‌లో ఓట్ల గల్లంతు

- అధికారులపై మండిపడ్డ ఓటర్లు



ఓటు గల్లంతైన చాకలి భూమయ్య

లింగంపేట(ఎల్లారెడ్డి): కొర్పోల్ గ్రామంలో ఓట్లు గల్లంతు కావడంతో పలువురు ఓటర్లు అధికారులపై మండిపడ్డారు.
సోమవారం లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేయడానికి గ్రామస్తులు పోలింగ్ కేంద్రానికి తరలివచ్చారు. ఓటరు లిస్టులో తమ పేర్లు లేకపోవడంతో విస్తుపోయారు. తాము గతంలో ఓటు హక్కు వినియోగించుకున్నా నేడు ఎంపీ ఎన్నికల లిస్టులో పేర్లు లేకపోవడంతో విస్మయం వ్యక్తం చేశారు. అధికారుల తప్పిదం వల్ల తమ ఓట్లు గల్లంతైనవని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన చాకలి భూమయ్య, బాగోతుల క్రిష్ణమూర్తి, కవిత, మంగళి భీంరాజుతో పాటు మరికొంత మంది ఓట్లు గల్లంతైనట్లు తెలిపారు. అలాగే గ్రామానికి చెందిన పలువురు మృతి చెందినా వారి పేర్లు ఓటరు లిస్టు నుంచి తొలగించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. బతికి ఉన్న వారి పేర్లు తొలగించి, చనిపోయిన వారి పేర్లు లిస్టులో ఉంచడం పట్ల జీపీ అధికారుల తీరు పట్ల నిరసన వ్యక్తం చేశారు.

మొరాయించిన ఈవీఎంలు

జిల్లాలోని పలు పోలింగ్ బూత్‌లలో ఈవీఎంలు మొరాయించడంతో ఓటింగ్ ప్రక్రియ కొద్ది సేపు నిలిచిపోయింది. ఈవీఎంలు మొరాయించిన సమయంలో క్యూ లైన్ లు పెరిగిపోవడంతో పలుచోట్ల ఓటర్ల మధ్య తోపు లాట జరిగింది. ఓటర్లు అసహనానికి లోనయ్యారు.

గాంధారి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో సోమవారం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. కొన్ని సాంకేతిక సమస్యలు మినహా ఎలాంటి ఆటంకాలు లేకుండా ఓటింగ్ ముగిసింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటింగ్ జరిగింది. మండల కేంద్రంలో 26వ బూత్‌లో ఓటింగ్ ప్రారంభమైన గంటకు వీవీ ప్యాట్ మొరాయించడంతో సుమారు గంటన్నర పాటు ఓటింగ్ నిలిచిపోయింది. క్యూలో ఉన్న ఓటర్లకు ఓపిక నశించి ఓటు వేయకుండా తిరిగి వెళ్లిపోయారు. తరువాత అధికారులు మరో ఈవీఎంను ఏర్పాటు చేశారు. మేడిపల్లిలో కూడ మధ్యాహ్నం ఈవీఎం మొరాయించడంతో ఓటింగ్ నిలిచిపోయింది. గంట తరువాత మరో ఈవీఎంను ఏర్పాటు చేసి ఓటింగ్ ప్రారంభించారు.

24వ వార్డులో టెండర్ ఓటు

మండల కేంద్రంలోని 24వ వార్డులో మండల కేంద్రానికి చెందిన నూతన ఓటరు అయేషా టెండరు ఓటు వేసింది. అయేషా మధ్యాహ్నం ఓటు వేయడానికి బూత్‌లోకి వచ్చింది. పోలింగ్ అధికారులు పరిశీలించి ఓటును ఉదయమే వేశారని తెలిపారు. దీంతో తన ఓటు వేరే వారు ఎలా వేస్తారని అధికారులను ప్రశ్నించారు. దీంతో ప్రిసైడింగ్ అధికారి శ్రీనివాస్ అయేషాతో టెండరు ఓటు వేయించారు.



గాంధారిలోని 26వ బూత్‌లో నిలిచిన ఓటింగ్



24వ వార్డులో టెండర్ ఓటు వేసిన అయేషా

వర్ని/బోధన్‌టౌన్/డిచ్‌పల్లి/ఇందల్వాయి/నిజామాబాద్‌అర్బన్/బోధన్ రూరల్:

- వర్ని మండలం తగిలేపల్లిలోని 103వ పోలింగ్‌బూత్‌లో ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభం కాగానే ఈవీఎం మొరాయించింది. అధికారులు, టెక్నీషియన్లు గంటపాటు శ్రమించి సరిచేయడంతో 8గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. గంటపాటు ఈవీఎం మొరాయించడంతో పెద్ద సంఖ్యలో గుమిగూడిన ఓటర్ల మధ్య తోపులాట ప్రారంభమై ఘర్షణ వాతావరణం నెలకొంది.
- బోధన్ పట్టణంలోని హనుమాన్ టేక్డి 91వ పోలింగ్ బూత్‌లో 20నిమిషాలపాటు ఓటింగ్ ప్రక్రియ నిలిచిపోయింది.
- డిచ్‌పల్లి మండలం ఘన్‌పూర్‌లోని 109వ పోలింగ్ బూత్‌లో ఈవీఎం 35 నిమిషాలపాటు మొరాయించింది. 7.36 గంటలకు పోలింగ్ ప్రారంభించారు.
- ధర్మారం(బి) గ్రామంలోని 93వ నంబర్ పోలింగ్‌బూత్‌లో 84 ఓట్లు పోలైన తరువాత ఈవీఎం సుమారు గంటకుపైగా మొరాయించింది. సిబ్బంది సరిచేయడానికి ప్రయత్నించినా వీలు కాకపోవడంతో కొత్త ఈవీఎంను ఏర్పాటు చేసి తిరిగి పోలింగ్ కొనసాగించారు. గంటకు పైగా వేచి ఉండాల్సి రావడంతో క్యూలైన్ భారీగా పెరిగింది. దీంతో ఓటర్లు పోలింగ్ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు.
- సిరికొండ మండలం చిన్నవాల్గోట్ లో గంటపాటు, మోపాల్ మండలం నర్సింగ్‌పల్లిలో అరగంటపాటు, ఇందల్వాయి మండలం అన్సాన్‌పల్లిలో రెండుగంటలపాటు ఈవీఎంలు మొరాయించాయి.
- జిల్లా కేంద్రంలోని 81, 171, 271, 272 పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించాయి.
- బోధన్ మండలం కొప్పర్గలో ఈవీఎం మొరాయించడంతో ఎన్నికల అధికారులు పోలింగ్ సమయాన్ని పొడిగించారు. పోలింగ్‌బూత్ నంబర్ 4లో సాయంత్రం 5గంటల సమయంలో ఈవీఎం మొరాయించడంతో పోలింగ్ నిలిచిపోయింది. మరో ఈవీఎంను ఏర్పాటు చేయగా రాత్రి 8.30గంటల వరకు పోలింగ్ కొనసాగింది.

రూ.5.42 లక్షల నగదు పట్టివేత

బోధన్‌టౌన్(బోధన్): ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న రూ.5.42లక్షల నగదును బోధన్ పట్టణంలో పోలీసులు పట్టుకున్నారు. పట్టణ సీఐ వీరయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి పట్టణంలోని రాకాసీపేట్ కాలనీలో ఓ జాతీయ పార్టీకి చెందిన నాయకుడు డబ్బులు పంపిణీ చేస్తున్నాడనే సమాచారం మేరకు ఘటనాస్థలానికి చేరుకొని నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నగదును తరలిస్తున్న నాయకుడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ధర్నా

నందిపేట్(ఆర్మూర్): ఎన్నికల విధుల్లో పాల్గొన్న వరంగల్ జిల్లాకు చెందిన ఎస్సై నరేశ్ బీఆర్‌ఎస్ కార్యకర్తలపై చేయి చేసుకున్నాడని, అతనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు వెల్మల్ ప్రభుత్వ పాఠశాల ఎదుట పార్టీ కార్యకర్తలతో కలిసి ధర్నా చేశారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ఎస్సై మద్దతు తెలుపుతూ వారిని పోలింగ్ కేంద్రాలకు పంపుతూ.. బీఆర్‌ఎస్ కార్యకర్తలను బెదిరించడంతోపాటు చేయి చేసుకున్నారని ఆరోపించారు.



వెల్మల్‌లో ధర్నా చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

పోలింగ్ అధికారిణికి ఫిట్స్



సునీతను ఆస్పత్రికి తరలిస్తున్న వైద్య సిబ్బంది

డొంకేశ్వర్(ఆర్మూర్): డొంకేశ్వర్ మండలం నూత్‌పల్లి 119వ పోలింగ్ బూత్‌లో విధులు నిర్వర్తిస్తున్న అదనపు పోలింగ్ అధికారిణి (ఓపీవో) సునీతకు ఫిట్స్ వచ్చింది. ఉదయం అల్పాహారం చేసి బాగానే విధుల్లో పాల్గొన్న ఆమె మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత ఫిట్స్ వచ్చి పడిపోయారు. వెంటనే అక్కడున్న వైద్యారోగ్య శాఖ సిబ్బంది ఆమెకు ప్రాథమిక చికిత్స అందించి 108 అంబులెన్స్‌లో జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆమె ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్య సిబ్బంది తెలిపారు.

గుండెపోటుతో మృతి



సాదిక్ (ఫైల్)

ధర్పల్లి: డిచ్‌పల్లిలోని సీఎంసీలో ఎన్నికల విధుల్లో ఉన్న సాదిక్ (34) గుండెపోటుతో మృతి చెందాడు. మండలంలోని హొన్నాజీపేట్‌కు చెందిన సాదిక్ ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రమైన సీఎంసీలో విధులు నిర్వర్తించాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి గుండెపోటుతో కుప్పకూలిపోవడంతో చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రానికి తరలించగా ఆస్పత్రిలో మృతి చెందాడు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఉద్యోగులు కోరారు.

ఓటేసిన శతాధిక వృద్ధులు



ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్‌లో ఓటు వేసేందుకు వచ్చిన మారెమ్మ

నిజామాబాద్‌నాగారం/పెర్కిట్(ఆర్మూర్): జిల్లాలోని పలుపోలింగ్ బూత్‌లకు శతాధిక వృద్ధులు వచ్చిన తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నిజామాబాద్ నగరంలోని నలంద హైస్కూల్ పోలింగ్ బూత్‌లో నాందేవ్‌వాడకు చెందిన గోపిశెట్టి వెంకమ్మ(101) ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇప్పటి వరకు తాను 15 మంది ప్రధాన మంత్రుల పాలనను చూశానని వెంకమ్మ తెలిపారు. అలాగే ఆర్మూర్ మండలం గోవింద్‌పేట్ గ్రామానికి చెందిన మారెమ్మ(102) కుటుంబ సభ్యుల సహాయంతో పోలింగ్‌కేంద్రానికి వచ్చి ఓటు వేశారు. 'ఓట్ ఫ్రం హోమ్' అవకాశం ఉన్నప్పటికీ నలుగురికి ఆదర్శంగా నిలవాలనే భావనతో పోలింగ్ కేంద్రాలకు పలువురు వృద్ధులు తరలివచ్చారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అభ్యర్థులు



పెద్దకొడప్‌గల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్



బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్

పెద్దకొడప్‌గల్/గాంధారి:నియోజకవర్గంలో పలు పోలింగ్ కేంద్రాలను ప్రధాన పార్టీల అభ్యర్థులు పోలింగ్ రోజున సందర్శించారు. పెద్దకొడప్‌గల్ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్ షెట్కార్, బీబీపాటిల్ పరిశీలించగా.. గాంధారిలో పోలింగ్ కేంద్రాలను బీఆర్‌ఎస్ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ పరిశీలించారు. పోలింగ్ సరళిని పార్టీ నేతలను అడిగి తెలుసుకున్నారు.

క్రైం కార్నర్

మద్యం సీజ్

లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని ముంబోజిపేట, పొల్కంపేట గ్రామాల్లో ఆదివారం రాత్రి ఓటర్లకు పంచుతున్న మద్యాన్ని సీజ్ సేసినట్లు ఎస్సై చైతన్యకుమార్‌రెడ్డి తెలిపారు. ఆయా గ్రామాల్లో ఓటర్లకు మద్యం పంచుతున్నారనే పక్కా సమాచారం మేరకు ముంబోజిపేటకు చెందిన బీజేపీ కార్యకర్త సంపత్, పొల్కంపేటకు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త వేదాంత్‌లను పట్టుకొని వారి వద్ద నుంచి నాలుగు కాటన్‌ల లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పరిస్థితి విషమించి వృద్ధుడి మృతి

రాజంపేట: నడుస్తున్న ఆర్టీసీ బస్సులో నుంచి దిగే ప్రయత్నంలో గాయపడిన వృద్ధుడు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి.. చిన్నమల్లారెడ్డికి చెందిన రాజయ్య రాజంపేటలో ఉంటున్న మనవరాలు జంగిటి రమ్య ఇంటికి గురువారం రాత్రి 8 గంటలకు ఆర్టీసీ బస్సులో వచ్చాడు. రాజంపేట ఎల్లమ్మ టెంపుల్ వద్ద బస్సు డ్రైవర్ ఆపకపోవడంతో బోరుగడ్డ ప్రాంతంలో నడుస్తున్న బస్సులో నుంచి దిగే ప్రయత్నంలో రాజయ్య బస్సు వెనుకటైర్ల కిందపడడంతో రెండు కాళ్లు నుజ్జునుజ్జయ్యాయి. బాధితుడిని కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి.. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాజయ్య సోమవారం ఉదయం 9 గంటల ప్రాంతంలో మృతిచెందినట్లు ఎస్సై సంపత్ తెలిపారు.

పురుగు మందు కలిపిన నీరు తాగి 12 గొర్రెల మృతి



కామారెడ్డి రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని లింగాపూర్‌లో పురుగుల మందు కలిపిన నీటిని తాగి 12 గొర్రెలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన రాజమల్లు, తొత్తోళ్ల మల్లయ్య రోజులాగే తమ గొర్రెలను మేత కోసం వ్యవసాయ భూముల వద్దకు తీసుకెళ్లారు. అయితే, ఓ రైతు తన వ్యవసాయ భూమిలో మొక్కజొన్నకు పురుగు మందు కొట్టడానికి ఓ ప్లాస్టిక్ బకెట్ నీటిలో పురుగుల మందు కలిపి ఉంచాడు. అటువైపు నుంచి వెళ్తున్న గొర్రెలు పురుగుల మందు కలిపిన నీటిని తాగాయి. దీంతో రాజమల్లుకు చెందిన 10, తొత్తోళ్ల మల్లయ్యకు చెందిన 2 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. ఘటనాస్థలాన్ని కౌన్సిలర్ కాసర్ల శ్రీనివాస్ పరిశీలించారు. గొర్రెల పెంపకందారులను ప్రభుత్వం ఆదుకోవాలని అయన కోరారు.

భూసర్వే అడ్డుకుంటున్నారని బాధితుడి ఆత్మహత్య

డిచ్‌పల్లి: తాను అమ్మగా మిగిలిన భూమిని తనకు అప్పగించడం లేదనే మనస్తాపంతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. మండలంలోని మెంట్రాజ్‌పల్లిలో ఈ ఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎస్సై మహేశ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన బాలపురం గంగారెడ్డి (53) తన పేరిట ఉన్న భూమిని 12 సంవత్సరాల క్రితం విక్రయించాడు. తాను అమ్మగా మిగిలిన ఎకరం 2 గుంటల భూమి గంగారెడ్డి పేరుపై ఉంది. బతుకుదెరువు కోసం గంగారెడ్డి కొంత కాలంగా హైదరాబాద్‌లో ఉంటున్నాడు. సర్వే చేయించి ఎకరం రెండు గుంటల భూమిని తనకు అప్పగించాలని మూడేళ్లుగా తహసీల్ కార్యాలయంలో దరఖాస్తు చేస్తున్నాడు. అయితే, సర్వే చేయకుండా భూమి కొనుగోలు చేసిన వారు అడ్డుకుంటున్నారని మనస్తాపానికి గురయ్యేవాడు. మనవడి బారసాల కోసం రెండు రోజులక్రితం హైదరాబాద్ నుంచి మెంట్రాజ్‌పల్లికి వచ్చిన గంగారెడ్డి.. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఇంటి నుంచి బయటకు వెళ్లి తాను అమ్మిన భూమిలోని మామిడి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తన భర్త ఆత్మహత్యకు కారణమైన వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరుతూ మృతుడి భార్య సుజాత పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చెరువులో దూకి వృద్ధురాలు ..

ఆర్మూర్‌టౌన్: అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వృద్ధురాలు పట్టణంలోని మల్లారెడ్డి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. వరగంటి కళావతి(75) కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన ఆమె ఆదివారం రాత్రి ఇంట్లో నుంచి బయటికి వెళ్లిపోయి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉద్యోగం ఇప్పిస్తామని రూ. 8 లక్షలకు టోకరా

- ఆత్మహత్య చేసుకున్న బాధితుడు



ఆత్మహత్య చేసుకున్న కుమ్మరి ప్రవీణ్ (ఫైల్)

లింగంపేట(ఎల్లారెడ్డి): ఉద్యోగం ఇప్పిస్తామని రూ. 8 లక్షలు తీసుకొని ఇద్దరు వ్యక్తులు చేసిన మోసానికి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు .. కామారెడ్డి జిల్లా లింగంపేట మండల కేంద్రానికి చెందిన కుమ్మరి ప్రవీణ్ (28)కు 2019లో తాడ్వాయి మండలం చిట్యాలకు చెందిన ఆరిఫ్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో మెదక్ మున్సిపల్ కార్యాలయంలో గ్రూప్-4 స్థాయి ఉద్యోగం (జూనియర్ అసిస్టెంట్) కోసం ఆరిఫ్ తనకు తెలిసిన నిజామాబాదుకు చెందిన రామక్రిష్టారెడ్డి అలియాస్ ఆర్‌కే రెడ్డి వద్దకు కుమ్మరి ప్రవీణ్‌ను తీసుకెళ్లాడు. ఉద్యోగం తప్పకుండా ఇప్పిస్తామని నమ్మబలికి ఆరిఫ్‌కు రూ. 2 లక్షలు, రామక్రిష్టారెడ్డికి రూ. 6 లక్షలు ప్రవీణ్ ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ముందుగా ఆరిఫ్ రూ. 2 లక్షలు తీసుకున్నాడు. మరో రూ. 5 లక్షలు రామక్రిష్టారెడ్డి తీసుకున్నాడు. నాలుగేళ్లు దాటినా ఉద్యోగం రాకపోవడంతో ఈ మధ్య కాలంలో ప్రవీణ్ ఇద్దరిని గట్టిగా అడిగాడు. దాంతో మరో లక్ష రూపాయలు తీసుకువస్తే నీకు అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఇస్తామని చెప్పారు. ప్రవీణ్ మరో రూ. లక్ష సిద్ధం చేసుకొని వెళ్లాడు. ఆరిఫ్, రామక్రిష్టారెడ్డిలు మెదక్ మున్సిపల్ కార్యాలయంలో నీకు ఉద్యోగం వచ్చింది అని చెప్పి రూ. లక్ష తీసుకొని ఫేక్ అపాయింట్‌మెంట్ లెటర్‌ను ప్రవీణ్ చేతిలో పెట్టారు. ఇటీవల మెదక్ మున్సిపాల్ కార్యాలయానికి వెళ్లిన ప్రవీణ్ ఉద్యోగం విషయంలో అధికారులను ఎంక్వైరీ చేయగా ఫేక్ అని తేలింది. దీంతో తన డబ్బులు తిరిగి ఇవ్వాలని ఆరిఫ్, రామక్రిష్టారెడ్డి లను ప్రవీణ్ కోరగా కాలయాపన చేస్తూ వచ్చారు. మరోవైపు ప్రవీణ్‌కు అప్పు ఇచ్చిన వారు డబ్బుల కోసం ఒత్తిడి చేశారు. దీంతో మనస్తాపానికి గురైన ప్రవీణ్ ఆదివారం రాత్రి ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి సత్యనారాయణ బతుకుదెరువు కోసం దుబాయి వెళ్లాడు. తల్లి, కొడుకు ఇద్దరు కూలి పని చేసుకుంటూ ఇంటివద్ద ఉంటున్నారు. ప్రవీణ్‌కు ఏడాది క్రితం వివాహం జరగ్గా విడాకులు అయ్యాయి. తల్లిదండ్రులకు ప్రవీణ్ ఒక్కడే కొడుకు. నిందితులు ఇద్దరిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్టు ఎస్సై చైతన్యకుమార్‌రెడ్డి తెలిపారు.

ఇరు వర్గాల మధ్య ఘర్షణ

- పలువురిపై కేసు నమోదు

లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని శెట్పల్లి చౌరస్తా సమీపంలో గల కరీంనగర్ డైరీ వద్ద ఆదివారం రాత్రి 12 గంటల సమయంలో బీజేపీ- కాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. దీనికి సంబంధించి పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు. వివరాలు.. బీజేపీకి చెందిన రామకృష్ణ గుప్తా మరో ఇద్దరు కారులో లింగంపేట మండలం పర్మళ్ల గ్రామానికి రాత్రి 11 గంటల సమయంలో వెళ్తుండగా.. గ్రామ శివారులో కాంగ్రెస్ కార్యకర్తలు వారి కారును అడ్డుకోవడానికి ప్రయత్నించారు. దీంతో వారు తిరిగి లింగంపేట వైపు వచ్చారు. పర్మళ్లకు చెందిన కార్యకర్తలు లింగంపేట కాంగ్రెస్ నాయకులకు సమాచారం ఇచ్చారు. దాంతో లింగంపేటకు చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు శెట్పల్లి చౌరస్తా సమీపంలో వారి కారును అడ్డుకుని ఘర్షణ పడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని అల్లరి మూకలను చెదరగొట్టారు. ఘర్షణలో బీజేపీకి చెందిన రామకృష్ణ గుప్తాకు, కాంగ్రెస్‌కు చెందిన నారాగౌడ్‌కు గాయాలయ్యాయి. ఇద్దరిని ఆస్పత్రికి తరలించారు. రామకృష్ణ కారు దాడిలో ధ్వంసమైనట్లు ఎస్సై తెలిపారు. పలువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఓటు హక్కు వినియోగించుకున్న సీఎం వైఎస్‌ జగన్, భారతమ్మ

పులివెందుల: ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఓటుహక్కు వినియోగించుకున్నారు. వైఎస్సార్‌ జిల్లా పులివెందులలోని భాకరాపురంలోని పోలింగ్‌ కేంద్రంలో తన సతీమణి వైఎస్‌ భారతి రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి ఓటు వేశారు. పులివెందులలో కడప ఎంపీ అభ్యర్థి వైఎస్‌ అవినాశ్‌రెడ్డి కూడా ఓటు వేశారు. కడపలో డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, ఇడుపులపాయలోని మల్లేలమ్మ తల్లి నగర్‌లో ఏపీ పీసీసీ చీఫ్‌ షర్మిల, అనికుమార్‌ ఓటు వేశారు.





ఓటేసి వచ్చేశారు..

చౌటుప్పల్‌: హైదరాబాద్‌–విజయవాడ జాతీయ రహదారిపై సోమవారం వాహనాల రద్దీ ఏర్పడింది. ప్రధానంగా హైదరాబాద్‌ మార్గంలో వాహనాలు బారులుదీరి వెళ్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో పార్లమెంట్‌తోపాటు అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో హైదరాబాద్‌తోపాటు పరిసర ప్రాంతాల్లో నివాసం ఉన్నవారు ఓటు వేసేందుకు సొంతూర్లకు వెళ్లి తిరుగు పయనమవుతున్నారు. దీంతో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌ మండలం పంతంగి టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ మొదలైంది.



పచ్చ ముఠాల విధ్వంసకాండ

ఓటమి భయంతో రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నేతలపై దాడులు, దౌర్జన్యాలు



పల్నాడు జిల్లా నరసరావుపేటలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి ఇంటి ముందు ఉన్న కార్లపై కర్రలు, రాళ్లతో దాడిచేస్తున్న టీడీపీ గూండాలు



బీఆర్‌ అంబేడ్కర్‌ కోనసీమ జిల్లా పల్లంలో టీడీపీ దాడిలో తీవ్రంగా గాయపడిన వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుడు

సాక్షి, అమరావతి/సాక్షి నెట్‌వర్క్‌: రాష్ట్రంలో ఓటమి భయంతో టీడీపీ, జనసేన నేతలు, కార్యకర్తలు ఫ్యాక్షన్, రౌడీ మూకలతో కలిసి బీభత్సం సృష్టించారు. కర్రలతో దండెత్తారు. కత్తులతో విరుచుకుపడ్డారు. ఏకంగా బాంబు దాడులకు దిగారు. వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు, సామాన్య ఓటర్లపై యథేచ్ఛగా దాడులకు పాల్పడ్డారు. పోలింగ్‌ ప్రక్రియను అడ్డుకునేందుకు బరితెగించి ఓటర్లను భయభ్రాంతులకు గురి చేశారు. ఇళ్లు, వాహనాలపై దాడులకు తెగబడి విధ్వంస కాండతో చెలరేగిపోయారు. సామాన్య ప్రజానీకాన్ని హడలెత్తించారు. పల్నాడు, అన్నమయ్య, అనంతపురం, వైఎస్సార్, చిత్తూరు, కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం.. ఇలా దాదాపు అన్ని జిల్లాల్లోనూ విధ్వంసానికి దిగారు. ఈ గొడవలన్నింటికీ కర్త, కర్మ, క్రియ టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడే. ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడేందుకు టీడీపీ, జనసేన పార్టీలు దాదాపు 15 రోజులుగా రాష్ట్రంలో కుట్రలకు తెరతీసిన విషయం తెలిసిందే. ఓటర్లను యథేచ్ఛగా ప్రలోభాలకు గురి చేయడంతోపాటు వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలను కవ్విస్తూ దాడులకు పాల్పడుతూ వచ్చాయి. ఆ విధ్వంసకర కుట్రను పోలింగ్‌ సందర్భంగా సోమవారం పతాక స్థాయికి తీసుకువెళ్లాయి. ఉదయం పోలింగ్‌ ప్రారంభమైన కాసేపటికే పోలింగ్‌ సరళి టీడీపీకి వ్యతిరేకంగా ఉందనే విషయం స్పష్టం కావడంతో చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు పవన్‌ కల్యాణ్‌ బెంబేలెత్తిపోయారు. దాంతో ముందస్తు పన్నాగంతో సిద్ధం చేసిన తమ రౌడీమూకలకు పచ్చ జెండా ఊపారు. ఆ వెంటనే టీడీపీ, జనసేన రౌడీలు యథేచ్ఛగా దాడులకు తెగబడి రాష్ట్ర వ్యాప్తంగా బీభత్సం సృష్టించారు. ఉదయం మొదలైన ఈ దాడులు, దౌర్జన్య కాండ అర్ధరాత్రి వరకు కొనసాగింది. ఈ నేపథ్యంలో పోలింగ్‌ ప్రశాంతంగా, శాంతియుతంగా నిర్వహించేలా చూడాల్సిన ఎన్నికల కమిషన్‌(ఈసీ).. వైఎస్సార్‌సీపీ ఎన్ని ఫిర్యాదులు చేసినప్పటికీ టీడీపీ, జనసేన గుండాల దాడులపట్ల ఉదాసీనంగా ఉండటం విస్మయ పరుస్తోంది.

హడలెత్తిన టీడీపీ, జనసేన

ప్రతిష్టాత్మకమైన ఈ ఎన్నికల్లో పోలింగ్‌ సరళి ఎలా ఉండబోతోందన్న ఉత్కంఠ మొదటి నుంచీ వ్యక్తమైంది. సోమవారం ఉదయం పోలింగ్‌ మొదలు కాగానే రాష్ట్ర వ్యాప్తంగా భారీ సంఖ్యలో ఓటర్లు పోలింగ్‌ కేంద్రాల వద్ద బారులు తీరారు. వారిలో మహిళలు, వృద్ధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలు అత్యధికంగా ఉండటం విశేషం. ఆ వర్గాలన్నీ ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ విధానాలు, సంక్షేమ పథకాల పట్ల సానుకూలంగా ఉన్నారని జాతీయ చానళ్లతోపాటు అన్ని సర్వేలు వెల్లడించాయి. అంటే ఓటింగ్‌ సరళి వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా ఉందన్నది స్పష్టమైంది. దాంతో బెంబేలెత్తిన చంద్రబాబు, పవన్‌ కల్యాణ్‌లు.. ఓటింగ్‌ ప్రక్రియను దెబ్బతీసే కుట్రకు తెరతీశారు. పోలింగ్‌ సరళి తమకు అనుకూలంగా లేకపోతే విధ్వంసం సృష్టించేందుకు ముందుగానే ఆ రెండు పార్టీలు పన్నాగం పన్నాయి. అందుకోసం టీడీపీలోని రౌడీ షీటర్లతోపాటు ఇతర ప్రాంతాల నుంచి రౌడీలను ముందుగానే రప్పించాయి. కర్రలు, కత్తులతోపాటు పెట్రోల్‌ బాంబులు కూడా ముందుగానే సమకూర్చుకోవడం టీడీపీ, జనసేన కుట్రకు నిదర్శనం. చంద్రబాబు ఆదేశించగానే.. టీడీపీ, జనసేన రౌడీలు రాష్ట్ర వ్యాప్తంగా దాడులకు తెగబడ్డారు.

చోద్యం చూసిన ఈసీ

టీడీపీ, జనసేన గూండాలు బరితెగించి విధ్వంసానికి పాల్పడి పోలింగ్‌కు ఆటంకాలు సృష్టించినా ఎన్నికల కమిషన్‌(ఈసీ) నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం నివ్వెర పరుస్తోంది. వారం రోజుల ముందు నుంచే టీడీపీ ఎన్నికల ప్రలోభాలపై వైఎస్సార్‌సీపీ ఈసీకి ఫిర్యాదు చేసింది. ప్రధానంగా వుయ్‌ యాప్‌ పేరుతో ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తుండటంపై పూర్తి ఆధారాలను కూడా సమర్పించింది. టీడీపీ గూండాలు దాడులకు పాల్పడిన ఉదంతాలను.. పోలింగ్‌ రోజున విధ్వంసం సృష్టించేందుకు పదును పెడుతున్న కుట్రలను కూడా ఈసీ దృష్టికి తీసుకువెళ్లింది. అయినా సరే పోలింగ్‌ ప్రశాంతంగా, సక్రమంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవడంలో ఈసీ పూర్తిగా విఫలమైంది. అసలు టీడీపీ, జనసేన గూండాలు వీధుల్లోకి వచ్చి చెలరేగిపోతున్నా, పోలింగ్‌ కేంద్రాల్లో ప్రవేశించి బెదిరింపులకు పాల్పడుతున్నా.. ఈవీఎంలను ధ్వంసం చేసినా.. ఏకంగా బాంబు దాడులకు పాల్పడినా సరే ఈసీ మాత్రం క్రియాశీలంగా స్పందించనే లేదు. పైగా వైఎస్సార్‌సీపీ నేతలనే కట్టడి చేసేందుకు యత్నించడం విభ్రాంతి కలిగిస్తోంది.

గుంటూరు జిల్లా తెనాలిలో పోలింగ్‌ బూత్‌లో ఓటు వేసేందుకు వెళుతున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అన్నబత్తున శివకుమార్‌ను టీడీపీ కార్యకర్త గొట్టిముక్కల సుధాకర్‌ పరుష పదజాలంతో దూషించారు. మాల, మాదిగలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ నోరు పారేసుకున్నారు.

దీనిపై ఎమ్మెల్యే అన్నాబత్తున శివ కుమార్‌ అభ్యంతరం చెప్పినా వినిపించుకోకుండా మరింతగా దూషించడంతో ఇరువురి మధ్య ఘర్షణ తలెత్తింది. పోలీసులు ఇద్దరికీ సర్దిచెప్పి పంపించి వేశారు. ఈసీ మాత్రం ఎమ్మెల్యే అన్నా బత్తున శివ కుమార్‌ను పోలింగ్‌ ముగిసే వరకు గృహ నిర్బంధంలో ఉంచాలని పోలీసులను ఏకపక్షంగా ఆదేశించడం విస్మయ పరిచింది. ఆయన్ను దూషించిన టీడీపీ కార్యకర్తపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. పల్నాడు జిల్లా నరసారావుపేటలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి నివాసంపై టీడీపీ రౌడీలు దాడికి పాల్పడి, అక్కడ ఉన్న వాహనాలను ధ్వంసం చేశాయి. కానీ ఈసీ మాత్రం ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని గృహ నిర్బంధంలో ఉంచమని పోలీసులను ఆదేశించడం విడ్డూరంగా ఉంది.

కత్తిపోటు నుంచి బాంబు దాడుల వరకూ..

పోలింగ్‌ మొదలైన కాసేపటికే టీడీపీ రౌడీలు చిత్తూరు జిల్లాలో వైఎస్సార్‌సీపీ ఏజంట్‌పై కత్తితో దాడి చేశారు. అనంతరం పోలింగ్‌ శాతం పెరుగుతున్న కొద్దీ రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ, జనసేన దాడుల తీవ్రతను అమాంతం పెంచుకుంటూ పోయాయి.

బాపట్ల జిల్లా చీరాలలో కాంగ్రెస్‌ అభ్యర్థిగా ఉన్నప్పటికీ ఆమంచి శ్రీనివాస్‌.. టీడీపీ అభ్యర్థి ఎంఎం.కొండయ్య యాదవ్‌కు అనుకూలంగా పని చేశారు. పోలింగ్‌ సరళి వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా ఉండటంతో ఆయన తీవ్ర అసహనానికి గురైన ఆయన రెడ్డిపాలెం పోలింగ్‌ కేంద్రం వద్ద వైఎస్సార్‌సీపీ నేత అంకమ్మగారుపై దాడి చేసి చెంపపై దాడి చేశారు. టీడీపీ అభ్యర్థి ఎం.ఎం. కొండయ్య యాదవ్‌ తన అనుచరులతో వైఎస్సార్‌సీపీ నేత, రాష్ట్ర అర్బన్‌ డెవలప్‌మెంట్‌ అథారిటీ కార్పొరేషన్‌ డైరెక్టర్‌ గవిని శ్రీనివాసరావుపై దాడికి పాల్పడ్డారు.

వైఎస్సార్‌ జిల్లా జమ్మలమడుగులో టీడీపీ అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి, ఆయన వర్గీయులు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌ రెడ్డిపై దాడికి పాల్పడ్డారు. రాళ్లు, ఇటుకలతో దాడి చేయడంతో సుధీర్‌రెడ్డికి గాయమైంది. ఎర్రగుంట్ల 14వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి షాహిద్‌పై టీడీపీ నేతలు దాడి చేశారు.

వీరపునాయునిపల్లె మండలంలోని యు.వెంకటాపురం, బుసిరెడ్డిపల్లె గ్రామాల్లో టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ నాయకులపై దాడికి పాల్పడ్డారు. కడపలో ఓట్లు వేసేందుకు క్యూలో ఉన్న ముస్లింలపై టీడీపీ గూండాలు రాళ్ల దాడికి తెగబడ్డాయి. అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి మండలం చౌటపల్లె పోలింగ్‌ కేంద్రం వద్ద వైఎస్సార్‌సీపీ వర్గీయులపై రాళ్ల దాడికి పాల్పడ్డారు. ద్విచక్ర వాహనాలను ధ్వంసం చేశారు. టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తన అనుచరులతో అక్కడకు చేరుకుని ఉద్రిక్తతలను మరింతగా రెచ్చగొట్టడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది.

రాయచోటి నియోజకవర్గంలోని నక్కవాండ్లపల్లి 175 పోలింగ్‌ కేంద్రంలో టీడీపీ వర్గీయులు దాడికి పాల్పడటంతో వైఎస్సార్‌సీపీ నేత తిరుపాల్‌ నాయుడు తీవ్రంగా గాయపడ్డారు. దప్పేపల్లి గ్రామం మేడిమాకల గుంతరెడ్డివారిపల్లె పోలింగ్‌ కేంద్రంలో వైఎస్సార్‌సీపీ పోలింగ్‌ ఏజంట్లపై టీడీపీ వర్గీయులు దాడికి పాల్పడ్డారు. అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం చౌటపల్లె పోలింగ్‌ కేంద్రం వద్ద వైఎస్సార్‌సీపీ వర్గీయులపై టీడీపీ వర్గీయులు రాళ్లతో దాడి చేశారు. ఇదే సమయంలో రాయచోటి టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తన అనుచరులతో అక్కడికి చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న అడిషనల్‌ ఎస్పీ హైమావతి, డీఎస్పీ శ్రీధర్, స్పెషల్‌ పార్టీ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు.

రాయచోటి నియోజకవర్గంలోని నక్కవాండ్లపల్లి 175 పోలింగ్‌ కేంద్రంలో టీడీపీ వర్గీయుల దాడిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు తిరుపాల్‌ నాయుడు తీవ్రంగా గాయపడ్డారు. మదనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రవీంద్రనాథ్‌ ఠాగూర్‌ ప్రైమరీ స్కూల్‌ వద్ద టీడీపీ నాయకులు కండువా, పసుపు చొక్కాలు ధరించి టీడీపీకి ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. దీన్ని ప్రశ్నించిన వైఎస్సార్‌సీపీ నాయకులపై దౌర్జన్యానికి పాల్పడ్డారు.

మచ్చుకత్తితో దాడి

శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం ఓడీ చెరువు మండలం కుసుమవారిపల్లిలో స్లిప్పుల పంపిణీ కోసం టీడీపీ నేతలు ఏర్పాటు చేసిన శిబిరం వద్దకు వెళ్లకుండా వైఎస్సార్‌సీపీ శిబిరం వద్దకు ఓటర్లు వెళ్లడంతో ఓర్చుకోలేని టీడీపీ కార్యకర్త ఇడగొట్టు రంగప్ప మచ్చుకత్తితో వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఇంద్రప్పను పొడిచాడు. దీంతో తీవ్ర రక్తస్రావమై పేగులు బయటకు వచ్చాయి. ఈ సంఘటనతో భయభ్రాంతులకు గురైన ఓటర్లు చెల్లాచెదురయ్యారు. హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండలం హుస్సేన్‌పురంలో వైఎస్సార్‌సీపీ నాయకులపై టీడీపీ నేతలు రాళ్లు రువ్వడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. గ్రామంలో పోలింగ్‌ సరళిని పరిశీలించి తిరిగి వెళ్తున్న ఎంపీపీ పురుషోత్తంరెడ్డిపై అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు రాళ్లు రువ్వారు. ఘటనలో పురుషోత్తం రెడ్డి ప్రయాణిస్తున్న కారు ధ్వంసమైంది. ఈ దాడిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త నవీన్‌ తలకు తీవ్ర గాయాలయ్యాయి.

ఒప్పిచర్లలో వైఎస్సార్‌సీపీ ఏజెంట్‌లపై హత్యాయత్నం

పల్నాడు జిల్లా కారెంపూడి మండలం ఒప్పిచర్ల పోలింగ్‌ కేంద్రంలో ఎన్నికల రిలీవ్‌ ఏజెంట్‌గా ఉన్న వైఎస్సార్‌సీపీ నేత పాలకీర్తి నరేంద్ర, అతడి తమ్ముడిపై టీడీపీ మూకలు మూకుమ్మడిగా దాడి చేశారు. ప్రాణ భయంతో వారు తప్పించుకుని బయటకు పరుగులు తీశారు. దాదాపు 300 మంది టీడీపీ గూండాలు వెంటపడటంతో కారెంపూడి పోలీస్‌ స్టేషన్‌కు చేరుకున్నారు. ఈ ఘటన అనంతరం పొట్టి శ్రీరాములు కాలనీలోని ఎన్నికల బూత్‌ల వద్ద వైఎస్సార్‌సీపీ శ్రేణులపై టీడీపీ నాయకులు కవ్వింపు చర్యలకు దిగి రాళ్ల దాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు ఇరికెదిండ్ల లాజర్‌తో పాటు పలువురికి గాయాలయ్యాయి. కారెంపూడిలోని 288 నెంబర్‌ బూత్‌లో ఎన్నికల ఏజెంట్‌గా ఉన్న గోగుల సాంబశివరావు తమ్ముడిపై టీడీపీ వర్గీయులు దౌర్జన్యానికి పాల్పడడంతో దాడిని అడ్డుకునే యత్నంలో సాంబశివరావు తలకు గాయమైంది. వైఎస్సార్‌ జిల్లా వేముల మండలం మబ్బుచింతలపల్లె పోలింగ్‌ కేంద్రం వద్ద వైఎస్సార్సీపీ వర్గీయులపై టీడీపీ వర్గీయులు రాళ్ల దాడికి పాల్పడ్డారు. టీడీపీకి ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న నూలి భాస్కర్‌రెడ్డిని వైఎస్సార్‌సీపీ శ్రేణులు అడ్డుకోవడంతో టీడీపీ వర్గీయులు పథకం ప్రకారం రాళ్ల దాడి చేశారు. కాగా, టీడీపీ వర్గీయుల రాళ్ల దాడిలో జల్లా సునంద అనే మహిళకు చేయి విరిగింది. మరో వ్యక్తికి గాయాలయ్యాయి.

పూతలపట్టులో తెలుగు తమ్ముళ్ల వీరంగం

చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలంలోని మూడు పోలింగ్‌ బూత్‌లతో వైఎస్సార్‌సీపీ ఏజెంట్లపై పచ్చ మూక దాడులకు పాల్పడింది. పేటగ్రహారానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు రవినాయుడు పోలింగ్‌ బూత్‌లోకి వెళ్లే సమయంలో టీడీపీ నాయకులు కర్రలతో దాడి చేశారు. అనంతరం పేటపల్లిలో వైఎస్సార్‌సీపీ నాయకుడు గురుస్వామినాయుడుపై దాడికి తెగబడ్డారు. ఈ దాడిలో గురుస్వామి నాయుడు తలకు తీవ్ర గాయాలయ్యాయి. వావిల్‌తోట పంచాయతీ సీఎం కండ్రిగ పోలింగ్‌ బూత్‌లో ఏజెంట్‌గా వున్న హరిబాబుపై టీడీపీ నాయకులు దాడి చేశారు. ఈ దాడిలో అతనికి తీవ్ర గాయాలు కావడంతో చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇదే జిల్లా సోమల మండలం కందూరు పోలింగ్‌ కేంద్రం వద్ద వైఎస్సార్‌సీపీ నాయకుడు సురేష్‌రెడ్డిపై టీడీపీ మండల అధ్యక్షుడు సుబ్రమణ్యం నాయుడు దాడికి పాల్పడ్డాడు. పోలింగ్‌ కేంద్రంలో వద్ద ఏర్పడిన వివాదంతో సుబ్రమణ్యం నాయుడు తన అనుచరులతో కలసి దాడి చేశాడు. గంగాధర్‌ నెల్లూరు మండలం జంగాలపల్లి పోలింగ్‌ బూత్‌ వద్ద టీడీపీ నాయకులు గ్రామస్తులపై దౌర్జన్యం చేశారు. చిత్తూరు మండలం పెరుమాళ్ళ కండ్రిగలో టీడీపీ నాయకులు రెచ్చిపోయి వైఎస్సార్సీపీ నాయకుడి ఇంటిపై దాడి చేశారు. కారును ధ్వంసం చేసి ఓ నాయకుడిని తీవ్రంగా గాయపరిచారు. తొలుత టీడీపీ నాయకులు ఓటర్లను ఇబ్బందులకు గురిచేస్తూ రోడ్డుకు అడ్డంగా పందిరి వేశారు. దీనిని పోలీసులు తీసి వేయడంతో జీర్ణించుకోలేక వైఎస్సార్‌సీపీ నాయకుడి ఇంటిపై దౌర్జన్యానికి దిగారు. ఇనుప రాడ్లు, కొయ్యలతో పలువురిని తీవ్రంగా గాయపరిచారు.

పసుపు కండువాతో 'గంటా' హల్‌చల్‌

భీమిలి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంటా శ్రీనివాసరావు పసుపు కండువాతో హల్‌చల్‌ చేశారు. తన అనుచరులతో కలిసి పోలింగ్‌ స్టేషన్‌లోకి వెళుతుండగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు అభ్యంతరం వ్యక్తం చేశాయి. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలం గోకర్నపల్లి పోలింగ్‌ బూత్‌లో ఏజెంట్ల మధ్య తలెత్తిన వివాదం టీడీపీ, వైఎస్సార్‌సీపీల మధ్య కొట్లాటకు దారితీసింది. ఈ దాడిలో వైఎస్సార్‌సీపీ నాయకులు చింతాడ జీవరత్నం, యతేంద్ర, సంపతిరావు సూర్యనారాయణలకు తీవ్ర గాయాలయ్యాయి. డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం పల్లం గ్రామంలో వైఎస్సార్‌సీపీ, టీడీపీ నాయకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్‌ కుమార్‌ పోలింగ్‌ బూత్‌ వద్దకు వెళ్లడంతో టీడీపీ నాయకులు రాళ్లు రువ్వారు. ఈ ఘటనలో వైఎస్సార్‌సీపీకి చెందిన మల్లాడి చిన ధర్మారావు, మల్లాడి నర్సింహులు, అరదాని శ్రీను తలకు తీవ్ర గాయాలయ్యాయి. కాకినాడ జిల్లాలోని పలు ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులపై టీడీపీ నేతలు దాడులు చేశారు. రామకృష్ణారావుపేటలో కొందరు టీడీపీ సానుభూతిపరులు చేసిన దాడిలో మాజీ కార్పొరేటర్‌ రోకళ్ళ సత్యనారాయణతో పాటు మరికొందరు గాయపడ్డారు. రూరల్‌ కరప మండలం పెదకొత్తూరులో పోలింగ్‌ బూత్‌ వద్ద జనసేన కార్యకర్తలు వైఎస్సార్‌ సీపీకి చెందిన చింతా సత్యనారాయణపై దాడి చేసి మొబైల్‌ ఫోన్‌ లాక్కొని వివాదం సృష్టించారు. పిఠాపురం నియోజకవర్గం విరవ, విరవాడ ప్రాంతాల్లో కూడా జనసేన కార్యకర్తలు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడులకు తెగబడ్డారు. జగ్గంపేట నియోజకవర్గ పరిధిలో గోకవరం మండలం కృష్ణునిపాలెం గ్రామంలో టీడీపీ నేతలు కవ్వింపు చర్యలకు పాల్పడి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై ఘర్షణకు దిగారు.

'చింతమనేని' వర్గీయులు కత్తెరతో దాడి

పెదవేగి మండలం కొప్పులవారిగూడెంలో వైఎస్సార్‌సీపీకి చెందిన చలపాటి రవిపై చింతమనేని అనుచరులు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు తలెత్తాయి. పోలింగ్‌ బూత్‌లో ఓటు వేయడానికి వచ్చిన రవి భుజంపై కత్తెరతో పొడవడంతో తీవ్రంగా గాయపడిన రవి ఆసుపత్రిలో విషమ పరిస్థితుల్లో ఉన్నాడు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి ఆసుపత్రికి చేరుకుని రవిని పరామర్శించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలోని లాలాపేట ప్రభుత్వ బాలికల హైస్కూలులో పోలింగ్‌ సరళిని పరిశీలించేందుకు వైఎస్సార్‌ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్‌ నూరి ఫాతిమా, ఎమ్మెల్యే మొహమ్మద్‌ ముస్తఫా వచ్చారు. అప్పుడే అక్కడికి చేరుకున్న టీడీపీ శ్రేణులు కవ్వింపు చర్యలకు పాల్పడి గొడవ పెట్టుకునేందుకు ప్రయత్నం చేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలపై లాఠీఛార్జి చేశారు. పొన్నూరు రోడ్డులోని అంజుమన్‌ పాఠశాల బూత్‌లో డీఎస్పీ మల్లికార్జునరావు వైఎస్సార్‌ సీపీకి చెందిన బూత్‌ ఏజెంట్లను ఇబ్బందులకు గురిచేశారు. వారి గుర్తింపు కార్డులను లాక్కొని బయటకు వెళ్లాలంటూ ఆదేశించారని బూత్‌ ఏజెంట్లు ఆరోపించారు.



ఓటేసిన చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి

ఫ్యాన్‌ సునామీ

▶ మొదటి పేజీ తరువాయి

పోలింగ్‌ కొనసాగింది. రాత్రి 10 గంటల సమయానికి 76.50 శాతం పోలింగ్‌ నమోదైనట్లు ఈసీ వర్గాలు వెల్లడించాయి. నగర, పట్టణ ప్రాంతాలతో పోల్చితే గ్రామీణ ప్రాంతాల్లో అత్యధిక శాతం పోలింగ్‌ నమోదైంది. ఇటీవల కురుస్తున్న వర్షాలతో ఎండల ప్రభావం తగ్గడం కూడా పోలింగ్‌ శాతం పెరగడానికి దోహదం చేసింది.

నిర్దేశించేది మహిళలు, గ్రామీణ ఓటర్లే..

పోలింగ్‌ సరళిపై ఇండియాటుడే ఛానల్‌ కన్సల్టింగ్‌ ఎడిటర్‌ రాజ్‌దీప్‌ సర్దేశాయ్‌ సోమవారం రాత్రి టీవీలో చర్చ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో తాను విస్తారంగా పర్యటించానని.. మహిళలు, గ్రామీణ ప్రాంత ఓటర్లు ఎన్నికల ఫలితాలను నిర్దేశిస్తారని రాజ్‌దీప్‌ సర్దేశాయ్‌ పేర్కొన్నారు. ఈ చర్చలో పాల్గొన్న సెఫాలజిస్ట్, ఎగ్జిట్‌ పోల్స్‌ నిర్వహించే యాక్సిస్‌ మై ఇండియా సీఎండీ ప్రదీప్‌ గుప్తా దీనిపై ఏకీభవించారు. ఏ రాష్ట్రంలోనైనా ఎన్నికల ఫలితాలను మహిళలు, గ్రామీణ ప్రాంత ఓటర్లే నిర్ణయిస్తారని చెప్పారు. రోడ్లు గురించి కాకుండా ప్రభుత్వ సేవలు ఎలా ఉన్నాయన్నదే ప్రామాణికంగా తీసుకుని 80 శాతం మంది మహిళలు ఓటు వేస్తారని తెలిపారు.

ఇంటింటి అభివృద్ధిని ప్రతిబింబించిన పోలింగ్‌ సరళి..

నవరత్నాల పథకాలను గ్రామ, వార్డు సచివాలయాలు–వలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇంటి గుమ్మం వద్దకే ప్రభుత్వం అందిస్తోంది. రాష్ట్రంలో పోలింగ్‌ సరళిని పరిశీలిస్తే మహిళలు, గ్రామీణ ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. సంక్షేమాభివృద్ధి పథకాలు, విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాలలో విప్లవాత్మక సంస్కరణలు, సుపరిపాలనతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, అగ్రవర్ణ పేదలు సాధికారత దిశగా అడుగులు వేస్తున్నారు. ఇంటింటి అభివృద్ధి మరింతగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ ఓట్లు వేసేందుకు స్వచ్ఛందంగా వచ్చారు. ప్రభుత్వ సానుకూలత సునామీలా ఓటెత్తిందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఈ ఎన్నికలను పెత్తందారులు – పేదలకు మధ్య జరుగుతున్న యుద్ధంగా బడుగు, బలహీన వర్గాలు భావించడం వల్లే భారీగా పోలింగ్‌ నమోదైందని పేర్కొంటున్నారు.

మరిన్ని వివరాలు, వార్తల కోసం ఈ క్యూఆర్‌కోడ్‌ను స్కాన్‌ చేయండి

ఓటేసిన ప్రముఖులు

లోక్‌సభ ఎన్నికలలో భాగంగా జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. క్యూలో నిల్చుని ఓటును వేసి ఆదర్శంగా నిలిచారు. ప్రతి ఒక్కరూ ఓటు ద్వారా మంచి నాయకులను ఎన్నుకోవాలని ఈ సందర్భంగా వారు ప్రజలకు సూచించారు. మన తలరాతను మార్చేది ఓటేనన్నారు. – సాక్షి నెట్‌వర్క్‌



బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి




ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌ అలీ



మున్సిపల్‌ చైర్‌ పర్సన్‌ ఇందుప్రియ



జుక్కల్‌ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు



మాజీ ఎమ్మెల్యే కత్తెర గంగాధర్‌



బీజేపీ నేత బాణాల లక్ష్మారెడ్డి



దోన్‌గాంలో కుటుంబీకులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌ సింధే



నల్లమడుగులో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్‌



ఓటు వేస్తున్న అదనపు కలెక్టర్‌ చంద్రమోహన్‌



స్వగ్రామంలో ఓటేసిన ఎమ్మెల్యే పోచారం దంపతులు



మహమ్మద్‌నగర్‌లో జెడ్పీ చైర్‌పర్సన్‌ దఫేదార్‌ శోభరాజు కుటుంబసభ్యులు





జుక్కల్‌ మాజీ ఎమ్మెల్యేలు అరుణతార.. సౌదాగర్‌ గంగారాం



ఎల్లారెడ్డిలో కాంగ్రెస్‌ నేత వడ్డేపల్లి సుభాష్‌ రెడ్డి



బాన్సువాడలో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి



కామారెడ్డిలో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌